# కొంటెబొమ్మల బాపు-2

## సమీక్ష

ఆయన బొమ్మకి సంతకం అక్కర్లేనట్టే ఆయనకీ పరిచయం అక్కర్లేదు.

ప్రస్తుతం బాపూ వేసిన కార్టూన్ల రెండో సంకలనం వెలువడింది. కొంటెబొమ్మల బాపు మొదటి సంకలనం వెలువడి పదేళ్ళయింది.

ఈ సంపుటంలో దాదాపు రెండొందల కార్టూన్స్ ఉన్నాయి. ఇవన్నీ ఈ పదేళ్లకాలంలో వివిధ పత్రికల్లో వచ్చినవే. అయితేనేం అవి బాపు కార్టూన్లు. ఎన్నిసార్లు చూసినా మళ్ళీమళ్ళీ చూడాలనిపిస్తాయి. అలాగే ఒక్కసారి చూస్తేచాలు హృదయం మీద ముద్రితమైపోతాయి. చాలాకాలం జ్ఞాపకం ఉంచుకుని తలుచుకుని తలుచుకుని నవ్వుకుంటాం.

"అరె మీరా?" అంటే

"కాదు, సక్కుబాయిని స్వామీ" అన్న కార్టూన్ని ప్రతివాళ్ళూ ఎప్పుడో ఒక్కసారైనా పక్కవాళ్ళకు చెప్పివుంటారు. ఎప్పుడో ఒక్కసారైనా చదివినవారు ఉండరంటే అతిశయోక్తికాదు. అలాగే "మొదట మలేషియా ఆంధ్రసభల్ని తిట్టిపోశారు. తరువాత ప్రభుత్వ విద్యావిధానాన్ని దుయ్యబట్టారు. నిన్నటిదాకా కొత్త త్యాగయ్య సినిమాని కోప్పడ్డారు. చివరికి డాక్టర్ చెప్పిందేమంటే సెగ్గడ్డ లేచిందని" అన్న కార్టూన్ కూడా అంతే.

జీవితంలో దుఃఖానికి కొదవలేదు. బాధలకి కొదవలేదు. కష్టాలకీ తరుగులేదు. లేనిదీ, లోపించినదీ ఒక్కటే - చిర్నవ్వు.

చేటలకొద్దీ గంపలకొద్దీ నవ్వును పంచిపెడతాను రమ్మంటున్నది నాటికీ నేటికీ బాపూ కుంచె ఒక్కటే.

ఆ సున్నితహాస్యం, రేఖల్లో లాలిత్యం ఒరిజినాలిటీ, ఎగ్జాగరేషన్‌లో రియాలిటీ, బొమ్మల్లో అందం గుప్పించగలిగిన ఆర్టిస్టు మనకు బాపు ఒక్కరే.

బాపూ గీసిన కార్టూన్లలో నాకు నేను కనిపిస్తాను. నీకు నువ్వు కనిపిస్తావు. నాకు నువ్వూ, నీకు నేనూ, రోడ్డమ్మటపోయే మూడోవాడూ కనిపిస్తాడు. అందుకే బాపూ అందరికీ నచ్చేది.

అల్లకాడ కార్టూన్లు వేస్తాడని బాపుపై నింద. ఆ అల్లకాడలూ, ఆ బొమ్మలూ, బాబాయిలూ, పలుచని అందాలూ, తెలుగులోగిళ్ళు పందిరిమంచాలూ, వెన్నెలతీగలూ లేనిదే తెలుగుదనం ఏం వుంటుంది? అయినా అంత అందంగా మన నిత్యజీవిత ప్రకార్యాల్ని కార్టూన్లుగా మలిచిన మరో కళాకారుడేడీ?

ప్రచురణకర్తలీ పుస్తకం గురించి రాస్తూ "దీన్లో రాజకీయాలూ, సామాజిక స్పృహ ఇత్యాదులన్నీ లేవ"న్నారు. కాని బాపు కుంచె నుండి ఏదిమాత్రం తప్పించుకోగలదు? ఈ పుస్తకం కొనాలనుకునేవాళ్ళు ఏమీ భయపడకండి. దీన్లో మీ జీవితం, ప్రపంచం, రాజకీయాలూ, ఎన్టీఆరూ, సినిమాలూ, మన మైజరీ, మీ లవ్వు, ఫెయిల్యూర్ అన్నీ వున్నాయి. నవ్వుల్ని సొంతం చేసుకుందామనుకునేవాళ్ళంతా ఈ పుస్తకాన్ని కొనుక్కోండి. (ఇంకా బజార్లో కాపీలు మిగిలివుంటే...)

అదృష్టవశాత్తూ ఈ పుస్తకానికి ముందుమాటలుగానీ పీఠికలుగానీ లేవు. అవసరం లేదు కూడా.

(కొంటె బొమ్మల బాపు - 2; వెల: 25 రూ; పేజీలు 120; ప్రచురణ: నవోదయ పబ్లిషర్స్ విజయవాడ)

— శ్రీధర్

## బుక్ షెల్ఫ్

### వ్యక్తిత్వ వికాసం

-టి.ఎస్. రావ్, పేజీలు: 148; వెల: రూ. 15లు; ప్రతులకు: జనప్రియ పుస్తకమాల, 27-19-57, దుర్గయ్యవీధి, విజయవాడ.

### వివాహము-విడాకులు ఆస్తులు-హక్కులు

-డా॥ మొహమ్మద్ అబ్దుల్‌సత్తార్; పేజీలు: 172; వెల: రూ. 25లు; ప్రతులకు: రచయిత, 21-42-10, చెంగలరావుపేట, విశాఖపట్నం-530 001.

### అశాస్త్రీయ పాఠ్యాంశాలు ప్రతిపాదనలు ప్రత్యామ్నాయ

(రాష్ట్ర సెమినార్ పత్రాలు); పేజీలు: 81; వెల: రు. 6లు; ప్రతులకు: మైత్రీ బుక్ హౌస్, మసీదు వీధి, అరండల్‌పేట, విజయవాడ.

### భజగోవిందము

(శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచితం): వ్యాఖ్యాత- శ్రీ చెరకువల్లి జమదగ్నిశర్మ పేజీలు: 40; వెల: రూ. 1-50లు; ప్రతులకు: శ్రీ సి.హెచ్. వేంకటపతిరాజు, కార్యనిర్వహణాధికారి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

bapubomma.com